# ప్రహ్లాదుడు

## భక్తపరంపర - 1

కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# ఓం

# ప్రహ్లాదుడు

**పానీయంబులు ద్రావుచున్ కుడుచుచున్ భాషించుచున్ హాసలీ**
**లా నిద్రాదులు సేయుచున్ తిరుగుచున్ లక్షించుచున్ సంతత**
**శ్రీనారాయణ పాదపద్మ యుగళీ చింతామృతాస్వాద సం**
**ధానుండై మరచెన్ సురారి సుతుడేతద్విశ్వమున్** నిత్యమున్ 1

*(పోతన శ్రీమదాంధ్ర మహాభాగవతము-7-123)*

నిర్భర హరి దీక్షను ప్రా
విర్భావము మున్నె విశ్వవేద్యుడు పరిభూ
గర్భజ నారదుడిడ నా
గర్భ శ్రీమంతమతి వికాసము గనుచున్ 2

ప్రహ్లాద కుమారుండన
నాహ్లాదము గూర్చి జగతి నంతయు దేల్చన్
శ్రీహ్లాద చిత్తుడై, రు
క్రృహ్లన్నవ రీతి నెసగె కడు ధన్యాత్మన్ 3

తల్లి పీల్చిన గాలి తనకు యోగంబుగా
        తనరు గర్భస్థుడై తలిరు శిశువు
తల్లి త్రావిన నీరు తనకు నారాయణ
        రూపమై యొప్పార నోపు శిశువు
తల్లి మెచ్చిన రుచులెల్ల శ్రీ కేశవ
        స్మృతి సుధాత్మకముగా మెసవు శిశువు
తల్లి చేసెడి పూజలుల్లమందున నిత్య
        సేవావధులుగాగ జేయు శిశువు

తల్లియలసట తనదిగా దలచుకొనుచు
తరళ పద్మాయతాక్షుని తలపు నిలిపి
కడుపులో మెండు దిరుగుట గట్టివేయు
మహిత మర్యాదుడైన కుమారుడెపుడు 4

తిరుగనె తిరుగడు నెప్పుడు
దిరిగినను బ్రదక్షిణమ్మె తీయును, వేద
స్ఫురిత మహా శంఖమ్మను
వరుసను గర్భస్థుడెంతొ భద్రమయాత్మన్ 5

కనులకు బ్రేగయి గర్భము
దనర సుదర్శనము కాంతి ధారల, దివిజుల్
మనముల ఘన సంతోషము
గన, దినదినమలరె దల్లి కానుపువేళన్ 6

తొడిమను విడిచిన పండయి
గడబిడ యొకయింతలేక కలిగెను సుతుడె
క్కుడు గారణ జన్ముండయి
విడువని హరిభక్తి తత్త్వ విజ్ఞానమునన్ 7

అంతట, దుర్గమాటవిని నన్నము పానము వీడి శ్వాసలన్
పంతము తోడ కర్మపరిపాకము త్రోవ బిగించి వేసి దు
ర్దాంతత బ్రహ్మమంత్రమున దాల్ప తపమ్ము హిరణ్యకశ్పు డెం
దంతము లేని మట్టున దిశాంతము ముట్టిన గట్టి పట్టునన్ 8

చిక్కి సగమైన మిగులని
బొక్కలు దేలిన శరీర పుష్టి శరుండై
ఉక్కు నరమ్ములు కండలు
మిక్కిలిగానెండిపోవ, మిగిలెను శవమై 9

కూలక నేడో రేపో
బాలిశునకు దప్పదనుచు బ్రహ్మాండముగా
గేలి యొనర్చుచు ముదమున
వేలుపుగమి దిరుగుచుండ విధి వక్రించన్ 10

పండెను దైత్యుని తపమును
నిండెను పరిపూర్ణ రీతి నిర్భర దీక్షా
చండ విభాకర తేజము!
పండగ సురకోటి కర్మ, పండగ వరముల్ 11

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Prahladudu

* * *